క్లుప్తంగా

సిలబస్ సకాలంలో పూర్తి చేయాలి



రుద్రూర్: సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి, రివిజన్ తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి (డీఐఈవో) రవికుమార్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. విద్యార్థుల ప్రగతి, అధ్యాపకుల బోధన తీరును పరిశీలించారు. అనంతరం డీఐఈవో మాట్లాడుతూ.. వెనకబడ్డ విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేకదృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. మెరుగైన ఫలితాలు సాధనకు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సభకు తరలిరావాలి

రుద్రూర్: కామారెడ్డిలో ఈ నెల 28న జరిగే ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహా సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని బాన్సువాడ సెగ్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి సోంపూర్ పోచిరాం పిలుపునిచ్చారు. పోతంగల్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ఎమ్మార్పీస్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ ఇచ్చినా 60రోజుల షెడ్యూల్ మేరకు ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. నాయకులు వీరయ్య, గణేష్, లాలు, సంగయ్య, గంగారాం, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



బోధన్: సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామంలో గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర 4వ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గైని రాములు, యేశాల గంగాధర్, గ్రామ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలకు దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతినిధులు తోకల నాగలక్ష్మి, ఆవుల సాయిలు, మంగలి సాయిలు, గోపి, భూమయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి



బోధన్: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని భారత ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (బీడీఎస్‌యూ) జిల్లా కార్యదర్శి తలారే సంజయ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఆఫీసు ఆవరణలో గురువారం ఆయన మాట్లాడారు. మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలకు అద్దెలు చెల్లించక పోవడంతో ఇంటి యాజమానులు తాళాలు వేస్తున్నారని, ప్రభుత్వం విద్యారంగ సమస్యల పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లాలు, రాజు, మహేశ్వరి, అరుణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలి



ఎడపల్లి(బోధన్): తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులను ఆదుకోవాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ కోరారు. ఈమేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ ధన్వాల్‌కు వినతిపత్రం అందజేశారు. గంగాధర్ మాట్లాడుతూ.. రైతులకు వరి కోతలు మొదలై చివరికి చేరిన గాని ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. నాయకులు తిరుపతి, మల్లేష్, కాశ రవి, పోశెట్టి, గంగారాం పాల్గొన్నారు.

చెట్ల తొలగింపు



మాక్లూర్: దాస్‌నగర్ నుంచి నందిపేట వెళ్లే రహదారిపై వాహనాలు కనబడకుండా అడ్డుగా వస్తున్న చెట్లను ఎస్సై రాజశేఖర్ ఆదేశం మేరకు ఏఎస్సై గంగాధర్ తొలగింపచేశారు. దీంతో పోలీసులను స్థానికులు అభినందిస్తున్నారు.

కోతుల బెడద తీరేదెట్లా?

- పంటలను నాశనం చేస్తున్న వానరాలు
- ఇబ్బందుల్లో రైతన్నలు



రెంజర్లలో గుండెవాగు వద్ద వానరాలు



కొత్తపల్లి శివారులో లక్ష్మి కాలువ కట్టపై కోతుల మంద

బాల్కొండ: ముప్కాల్ మండలంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. గ్రామాల్లో మందలు మందలుగా సంచరించడంతోపాటు శివారుల్లోని పంటపొలాల్లోనూ తిరుగుతూ పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొత్తపల్లి, ముప్కాల్, నల్లూర్, మెండోరా మండల కేంద్రంతో పాటు దూదిగాం, చాకీర్యాల్, బాల్కొండ మండల కేంద్రంలో కోతుల సంచారం ఎక్కువగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇన్నాళ్లు మక్క చేనుల్లో చొరబడి మక్క కంకులను ధ్వంసం చేశాయి. ప్రస్తుతం మక్కలు కోత దశకు రావడంతో అక్కడి నుంచి వరి పొలాల్లో చొరబడుతున్నాయి. వరి పంటను పీకి ఒడ్డున పెడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో కోతుల బెడద నుంచి పంటలను కాపాడుకోవడం కోసం రైతులు గస్తీ తిరుగుతున్నారు.

పట్టించినా ప్రయోజనం శూన్యం..

కోతుల బెడద తగ్గించుకోవడం కోసం రైతులు కోతులు పట్టేవారిని పిలిచి మరి కోతులను పట్టిస్తున్నారు. కానీ ప్రయోజనం లేకుండపోతుంది. రెండు రోజులు తిరగకముందే కోతులు మళ్లీ యథాస్థానానికి వచ్చి చేరుతున్నాయి. దీంతో రైతులకు పట్టించినందుకు అయ్యే ఖర్చు కూడ వృథాఅవుతుంది. కొన్ని చోట్ల కోతులను షూట్ కూడ చేయించారు. భయానికి మళ్లీ రాకుండ ఉంటాయని, కానీ అలా కూడ ప్రయోజనం ఉండటం లేదు.

ఇళ్లలోనూ అదే పరిస్థితి..

ఇళ్లలో కూడ వానరాలతో ఇబ్బందికర పరిస్థితి ఉంది. బాల్కొండ , మెండోరా మండల కేంద్రాల్లో ఇళ్లలో కోతుల మందలు నిత్యం సంచారిస్తున్నాయి. వీటి బాధ నుంచి తప్పించుకోవడం కోసం ప్రజలు తమ ఇళ్లకు మొత్తం జాలీలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అయిన బాధ తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలను వెంటబడి కరుస్తున్నాయని వాపోతున్నారు. బాల్కొండలో ప్రభుత్వా కార్యాలయాల వద్ద కూడ ఇలాంటి పరిస్థితి ఉంది. ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలంటే వందల కోతులను దాటి వెళ్లాల్సిందే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోతుల నివారణ కోసం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది..

కోతుల వలన తీవ్ర ఇబ్బందిగా ఉంది. పంట భూముల్లో చొరబడి పంటలను నాశనం చేస్తున్నాయి. ఇన్ని రోజులు మక్కలను నాశనం చేశాయి. ఇప్పుడు వరి పంటలపై పడుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కోతుల బెడదను నివారించడానికి చర్యలు తీసుకోవాలి.

–శివచరణ్‌రెడ్డి, రైతు, కొత్తపల్లి

రుద్రూర్ బంద్ విజయవంతం





రుద్రూర్‌లో మూసి ఉన్న దుకాణాలు.. ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాల ఐక్య వేదిక సభ్యులు

రుద్రూర్: హిందూ ఆలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా రుద్రూర్ మండల కేంద్రంలో గురువారం హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. మండల కేంద్రంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రధాన వీధుల్లో హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంగడి బజార్ శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పూజలు నిర్వహించారు. తహసీల్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చి తహసీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందచేశారు. హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఆలయాలపై దాడులు, హిందూ దేవతామూర్తుల విగ్రహాల ధ్వంసం హేయమైన చర్య అని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు పార్వతి మురళి, ప్రశాంత్‌గౌడ్, రామరాజు, గజేందర్, సాయిబాబా, భూమయ్య, శ్రీకాంత్, హరికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పక వేయించాలి



కొత్తపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది



ఎత్తొండ గ్రామంలో..

మాక్లూర్: పశువులకు ఉచితంగా ఇచ్చే గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను తప్పక వేయించాలని పాడి రైతులకు మండల పశు వైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే సూచించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 433 పశువులకు టీకాలు వేశారు. పశువైద్యులు పశువుల పెంపకందారులకు పలు సూచనలు చేశారు. పశువైద్య సిబ్బంది వినిత, కల్యాణి, అహ్మద్‌పాషా, లక్ష్మి, సుధీర్ పాల్గొన్నారు.

రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తొండ, రుద్రూర్ మండలం చిక్కడపల్లి గ్రామాల్లో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పశు వైద్య సిబ్బంది వేశారు. పశువైద్యులు సురేష్‌కుమార్, సంతోష్‌రెడ్డి, వీఎల్‌వో మంజుల, వీఏ సుధీర్ కుమార్, గోపాల మిత్రలు హన్మాండ్లు, రాము, సాయిలు, రియాజ్, తుకారాం, పశు పెంపకందారులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం





పెర్కిట్‌లో కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు.. ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద..

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ శివారులోని 44వ నెంబరు జాతీయ రహదారిపై గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న కేటీఆర్ పెర్కిట్ వద్ద కాసేపు ఆగారు. దీంతో నాయకులు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. నాయకులు పూజ నరేందర్, గంగాధర్, మీరా శ్రావణ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: జిల్లాలోని ఇందల్వాయి వద్ద గల జాతీయ రహదారి టోల్‌ప్లాజా వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం రుద్రూర్ మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. మండల ఇన్‌చార్జి గాండ్ల మధు, నాయకులు, సాయికిరణ్, షేక్ షాదుల్, నీరడి సాయిలు తదితరులు ఉన్నారు.

ప్రపంచ మేధావి అంబేడ్కర్



వేల్పూర్: భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం రాత్రి ఆయన అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటక కళా ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేడ్కర్ జీవిత చరిత్రను అందరూ తెలుసుకునే విధంగా నాటక ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన అంబేడ్కర్ నాటకాన్ని తిలకించారు. యూత్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

మోర్తాడ్: వరి ధాన్యంను రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య సూచించారు. భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్‌లో గురువారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సన్న రకాలకు రూ.2,300ల మద్దతు ధరతో పాటు రూ.500ల బోనస్‌ను అందిస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాలు, సహకార సంఘాలు నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డీపీఎం సాయిలు, భీమ్‌గల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొదిరె స్వామి, నాయకులు కుంట రమేష్, అనంత రావు, రాజు, గోపాల్ నాయక్, బాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

సంక్షిప్తం

విద్యార్థులకు వైద్య పరీక్షలు



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి తపస్వీ తేజో నిలయం విద్యార్థులకు గురువారం గోవింద్‌పేట్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులను అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రీతి పావని, ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, జగ్జీవన్, నర్స్ స్రవంతి, పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ శారద, దిలీప్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గంగయ్య సంస్మరణ సభ



నందిపేట్ (ఆర్మూర్): మండల కేంద్రంలో ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం చింత గంగయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు గంగాధర్, రాజలింగం, అనంతరావు, సువ్వన్న, వెంకటి, నల్లన్నా తదితరులు పాల్గొన్నారు

కళాశాలలో వైద్య శిబిరం



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి ప్రవీణ్, దంత వైద్యులు నిఖిల్ కుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది దేవన్న, భాస్కర్, వనజ, జ్యోతి, ఆశా వర్కర్లు లత, సుజాత, లలిత, ఉమ, రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, హెచ్‌వోడీలు కిషోర్, లావణ్య, లక్ష్మణ్‌శాస్త్రి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దర్గాను దర్శించుకున్న చార్మినార్ ఎమ్మెల్యే



రెంజల్(బోధన్): మండలంలోని నీలా శివారులో గల సైలానీబాబా దర్గాను బుధవారం రాత్రి చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫాకర్ అలీ దర్శించుకున్నారు. దర్గా నిర్వాహకుడు వహీద్‌బాబా ఎమ్మెల్యేకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. కొప్పెర్గ మాజీ సర్పంచ్ ఖలీల్‌పటేల్, జమీర్‌బాబా, ముజాహీద్‌బాబ, షాహీద్‌బాబ, ఇమ్రాన్‌బాబ, మూసాపాష, మోసిన్‌ఖాన్, ముక్తార్, ఎఖార్‌ఖాన్, హఫీస్ తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుపై అవగాహన



మోర్తాడ్: మండలకేంద్రంలో గురువారం రైతులకు డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా మేనేజర్ ఎర్ర లహరి వరి సాగుపై అవగాహన కల్పించారు. తక్కువ నీటితో వరిని సాగు చేసుకోవడంతోపాటు ఎరువులు విత్తనాలు ఒకేసారి వేసుకునే సీడ్ కమ్ ఫెర్టి డ్రిల్ యంత్రంను వినియోగించుకోవాలని తెలిపారు. పొడి భూమిలో వరిని సాగు చేయడం వల్ల 15 నుంచి 20 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చు అని తెలిపారు. ప్రతినిధులు సనూత్న, తరుణ్, రైతులు నిమ్మ రాజేశ్వర్, రమేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మోర్తాడ్: ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల్‌లో పలువురు బాధితులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పలువురు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రులలో చికిత్స పొందగా వారికి సీఎం సహాయ నిధి నుంచి సాయం మంజూరైంది.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



బోధన్: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అంతిరెడ్డి రాజారెడ్డిని నిజామాబాద్‌లోని ఆయన స్వగృహంలో గురువారం బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి దంపతులు, పలువురు కౌన్సిలర్లు,నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, నాయకులు దొడ్ల రవీందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రమోద్, ప్రభాకర్, అర్షద్ పాషా, న్యాయవాది విద్యాసాగర్ పాల్గొన్నారు.

మండల పరిషత్ తనిఖీ


మోర్తాడ్: భీమ్‌గల్ మండల పరిషత్ కార్యాలయాన్ని గురువారం జిల్లా పరిషత్ సీఈవో ఉషా తనిఖీ చేశారు. బాబాపూర్‌లోని పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. అనంతరం లింబాద్రిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహస్వామిని దర్శించుకున్నారు. ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఏపీవో నర్సయ్య పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత



బోధన్‌రూరల్: మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామానికి గంగన్ అనిల్ గతంలో అతడి ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈమేరకు ఆయన పోలీసులకు సైతం ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను రికవరీ చేశారు. గురువారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడికి ఎస్సై మచ్చేందర్‌రెడ్డి ఫోన్‌ను అందచేశారు. ఫోన్ రికవరీకి ప్రత్యేకంగా కృషి చేసిన కంప్యూటర్ ఆపరేటర్ తోకల లక్ష్మన్ (కానిస్టేబుల్)ను ఎస్సై అభినందించారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



మోర్తాడ్: పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలని, వారిలో పౌష్టికాహార లోపం ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో జ్ఞానేశ్వరి తెలిపారు. మోర్తాడ్‌లో గురువారం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

రైతు భరోసా అందించాలి



వర్ని: అన్నదాతలకు వెంటనే రైతు భరోసాను వెంటనే ప్రకటించి, అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం మోస్రా మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. రైతుబంధు ఎగవేతపై ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల్లో హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు పశుల శ్రీకాంత్, కొత్తి మీర్‌కార్ విజయ్, షేక్ అలీమ్, ప్రశాంత్, గణేష్, అప్సర్, బాబా పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	నరుడు బ్రతుకు నటన-12.45,6.50 పొట్టెల్(తెలుగు)-3.40,9.45
స్క్రీన్-2	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (తెలుగు-3డీ)-11.15,1.50,4.25, 7.00,9.35
స్క్రీన్-3	జనక అయితే గనక(తెలుగు)-1.00 లగ్గం(తెలుగు)-4.00,10.20 వేట్టయన్(తెలుగు)-6.50
స్క్రీన్-4	దేవర(పార్ట్-1)--11.35 6.25 విశ్వం(తెలుగు)-3.10 జనక అయితే గనక(తెలుగు)-10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లగ్గం(తెలుగు)-10.40,4.40 విశ్వం(తెలుగు)-1.30 7.30 వేట్టయన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	వెనమ్-ది (తెలుగు-3డీ)-11.00, 1.45,7.35 వెనమ్-ది(ఇంగ్లీష్-3డీ)-4.35, 10.35
స్క్రీన్-3	వేట్టయన్ - 1.35 పొట్టెల్(తెలుగు)-4.40,10.40 దేవర-పార్ట్-1(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ తెలుగు)-11.25,2.00 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్ (3డీ ఇంగ్లీష్)-4.35,7.10,9.45
స్క్రీన్-2	నరుడి బ్రతుకు నటన (తెలుగు)-1.05 దేవర(పార్ట్-1)- తెలుగు-4.00 జనక అయితే గనక(తెలుగు)-7.35 విశ్వం(తెలుగు)-10.35
స్క్రీన్-3	జనక అయితే గనక (తెలుగు)- 1.20 7.30 పొట్టేల్(తెలుగు)-4.20 10.25
స్క్రీన్-4	ఎంత పనిచేస్తివ్ చంటి -11.00 లగ్గం(తెలుగు)-1.55 7.50 సముద్రుడు(తెలుగు)-4.45 వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	పొట్టెల్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వెనమ్ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,200	వెండి (కిలో)	1,02,500
22 క్యారెట్స్	74,925		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాలి

కమ్మర్‌పల్లి: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఏఐపీకేఎస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, పంట పెట్టుబడి కోసం రైతు భరోసా కింద ఎకరానికి రూ. 7500 ఇస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలపై కాలయాపన సరికాదని విమర్శించారు. ప్రస్తుతం వరి పంట చేతికి వచ్చిందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించాలన్నారు. నాయకులు బాలయ్య, అశోక్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

నిజామాబాద్‌రూరల్: నగరంలోని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో గురువారం సత్యవన బైఠక్ నిర్వహించారు. ఈసందర్భంగా మూడవ ఇందూర్ నగర ఉపాధ్యక్షులుగా బాసాల్లా నీకేష్, నగర గోరక్షకుడిగా బడంగి రణదీప్‌కు బాధ్యతలు అప్పగించినట్లు పరిషత్ జిల్లా అధ్యక్షుడు దినేష్ ఠాకూర్ తెలిపారు. అనంతరం వారికి నియామకపత్రం అందజేశారు. జిల్లా ప్రతినిధులు రెబ్బ ఆనంద్, దయానంద్, ధాత్రిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.